# వార్తాలహరి

## తిరుమలలో వైకుంఠ ఏకాదశి

జనవరి 14 మంగళవారం వైకుంఠ ఏకాదశి సందర్భంగ తిరుమలలో శ్రీవారికి ప్రత్యేక పూజలు జరిగాయి. ఆ రోజు శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయం వైకుంఠాన్ని తలపించింది. శ్రీవారి ఆలయంలో వున్న వైకుంఠ ద్వారాలను ఆ రోజు తెరచి భక్తులకు ప్రవేశం కలిగించారు. వైకుంఠ ద్వారాలగుండా వెళ్లేందుకు భక్తులు ఎంతోఉత్సాహం చూపించారు.

ఆ రోజు శ్రీవారి ఆలయం మహద్వారంనుంచి ఆలయం మొత్తం వివిధ పుష్పాలతో అత్యంత రమణీయంగ తీర్చి దిద్దారు. ధ్వజ స్తంభాన్ని సైతం పుష్పాలతో అత్యంత సుందరంగ అలంకరించారు.

వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని కర్నాటక, తమిళనాడు వంటి ఇతర రాష్ట్రాలనుంచి ఎందరో భక్తులు శ్రీవారికి పుష్పాలను విరాళంగ పంపారు. ఆ రోజు అలంకరణ నిమిత్తం దాదాపు 18 టన్నుల పుష్పాలను వినియోగించారు.

వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని ఆ రోజు ఉదయం శ్రీ వేంకటేశ్వర స్వామివారు స్వర్ణ రథాన్ని అధిరోహించి తిరువుల వాడ వీధులలో ఊరేగి భక్తులకు దర్శనం ఇచ్చారు. దేవేరీ సమేతంగ రథారూఢుడైన శ్రీవారిని దర్శించి భక్తులు పులకించిపోయారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## శ్రీవారి పార్వేట ఉత్సవం

జనవరి 16 గురువారం నాడు తిరుమలలో శ్రీవారికి పార్వేట ఉత్సవాన్ని అత్యంత వైభవంగ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగ ఆ రోజు మధ్యాహ్నం శ్రీ మలయప్ప స్వామి వారిని ఆలయం నుంచి ఊరేగింపుగ పార్వేట మండపం వద్దకు తీసుకు వచ్చారు. అక్కడ స్వామి వారికి విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించి నైవేద్యం సమర్పించారు.

వేలాది మంది భక్తులు పార్వేట మండపం వద్ద స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులకు శ్రీవారి ప్రసాదాలను అర్చక స్వాములు పంచి పెట్టారు. అనంతరం శ్రీవారు వేట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో దేవస్థానం ఉన్నతాధికారులు, భక్తులు పాల్గొన్నారు.

## తిరుమలలో శ్రీవారి సేవలో ఉపరాష్ట్రపతి

భారత ఉపరాష్ట్రపతి శ్రీ బైరాన్ సింగ్ షెకావత్ జనవరి 18 శనివారం నాడు తిరుమలలో శ్రీ వేంకటేశ్వర స్వామివారిని దర్శించారు. ఆ రోజు మధ్యాహ్నం తిరుమలకు చేరుకున్న ఉపరాష్ట్రపతి పద్మావతి అతిథి గృహంలో బసచేశారు. ఆ సాయంత్ర ఆయన శ్రీవారిని దర్శించుకున్నారు.

ఆలయ మహద్వారం వద్ద ఉపరాష్ట్రపతికి వేదపండితులు సంప్రదాయ బద్ధంగ స్వాగతం పలికారు. శ్రీవారి దర్శనానంతరం రంగనాయక మండపంలో వేదపండితులు ఉప రాష్ట్రపతిని ఆశీర్వదించారు. దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఉపరాష్ట్రపతికి శ్రీవారి ప్రసాదాలను, శేష వస్త్రాలను బహూకరించారు.

## అమ్మవారి సేవలో ఉపరాష్ట్రపతి

భారత ఉపరాష్ట్రపతి శ్రీ బైరాన్ సింగ్ షెకావత్ జనవరి 19 ఆదివారం ఉదయం తిరుచానూరులోవెలసి వున్న శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయం వద్ద ఉపరాష్ట్రపతికి సంప్రదాయబద్ధంగ పూర్ణ కుంభ స్వాగతం లభించింది.

ఉప రాష్ట్రపతి వెంట దేవస్థానం ఉన్నతాధికారులు తిరుపతి పార్లమెంటు సభ్యుడు, శాసన సభ్యుడు తదితరఅధికారఅనధికార ప్రముఖులు వున్నారు. దేవస్థానం కార్య నిర్వహణాధికారి ఉప రాష్ట్రపతికి అమ్మవారి ప్రసాదాలను అందజేశారు. వాహన మండపంలో ఉపరాష్ట్రపతిని వేద పండితులు ఆశీర్వదించారు.

## ప్రవాస భారతీయులకు
## ప్రత్యేక ప్రవేశం

విదేశాలలో నివసిస్తున్న భారతీయులు స్వదేశానికి వచ్చినప్పుడు వారికి వున్న కొద్దిపాటి సమయంలో శ్రీవారి దర్శనం సులభతరం చేయాలనే ఉద్దేశంతో వారికి సెల్లారు ద్వారా ప్రవేశం కల్పించాలని తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి నిర్ణయించింది. దీని ప్రకారం ప్రవాస భారతీయులు శ్రీవారి దర్శనానికి తిరుమలకు వచ్చినప్పుడు వారు వీసా, పాస్‌పోర్టు, ఇతర ధ్రువపత్రాలను దేవస్థానం అధికారులకు చూపించి సెల్లారు టిక్కెట్లు పొందవచ్చు. దీని ద్వారా శ్రీవారిని శీఘ్రగతిన దర్శనం చేసుకోవచ్చును.

## అంగ ప్రదక్షిణానికి
## బయోమెట్రిక్‌ద్వారా ప్రవేశం

తిరుమల శ్రీవారి ఆలయంలో అంగప్రదక్షిణం చేయుదలచుకున్న భక్తులకు బయోమెట్రిక్ పద్ధతి ద్వారా దేవస్థానం ప్రవేశాన్ని కల్పిస్తున్నది. ఇటీవల నుంచి ఈ పద్ధతిని ప్రవేశపెట్టారు. అంగప్రదక్షిణానికి రోజుకు సుమారు 750 మందిని మాత్రమే అనుమతిస్తారు. స్త్రీ, పురుషులకు సమాన స్థాయిలో అనుమతి లభిస్తుంది. అంగ ప్రదక్షిణం చేయుదలచుకున్న భక్తులు అంతకు ముందురోజు రాత్రి 8 గంటల వరకు తిరుమల విజయా బ్యాంకువద్ద వున్న కౌంటరులో వారి వేలి ముద్రలను ఇచ్చి పేర్లు నమోదు చేసుకోవాలి.



## డయల్ యువర్ ఇ.ఓ.!
## ఇ.ఓ. తో మాట్లాడండి!

### డయల్ యువర్ ఇ.ఓ.!

యాత్రికులకు అపూర్వ అవకాశం! ఏ ప్రాంతం నుంచైనా మీరు నేరుగా కార్య నిర్వహణాధికారితో మాట్లాడవచ్చు!

శ్రీవారి దర్శనం, ఆర్జిత సేవలు, వసతి సౌకర్యం తదితర విషయాలపై మీ సలహాలు, సూచనలు, సమస్యలు అన్నీ నేరుగా తిరుమల తిరుపతి దేవస్థానం కార్యనిర్వహణాధికారితో మాట్లాడండి. సలహాలు చెప్పండి! సూచనలు చెయ్యండి!!

**ప్రతి శుక్రవారం మీరు నేరుగా ఇ.ఓ.తో మాట్లాడవచ్చు.**

**ఫోన్ నెం: 0877 2277261**

**సమయం : ఉ 8-30 నుండి 9-00 గంటలవరకు**

ఈ అవకాశాన్ని అందరూ ఉపయోగించుకోండి! తి.తి. దేవస్థానం యాత్రికులకు మరింత సమర్థవంతంగా సేవలు అందించేందుకు మీ సూచనలివ్వండి.

**తిరుమల తిరుపతి దేవస్థానముల**
**వెబ్ సైట్ మరియు ఇ మెయిల్ నెంబర్లు**

**Website :** WWW.tirumala.org & WWW.tirupati.org

**Email :** Webmaster @ tirumala.org

**సేవాటికెట్లు మరియు గదుల రిజర్వేషన్లకు**

WWW.TTD SEVA ONLINE.COM